కర్నూలు | నంద్యాల
వార్త
30 జనవరి 2023 సోమవారం పేజీలు 4

# తెలంగాణా ఆర్‌టిసి బస్సుకు తప్పిన ప్రమాదం..



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి29, ప్రభాతవార్త**

శ్రీశైలం జలశయం వద్ద తెలంగాణా ఆర్టిసి బస్సుకు పెనుప్రమాదం తప్పింది.శ్రీశైలం నుండి మధ్యాహనం సమయంలో మహబూబ్‌నగర్‌కు బయలుదేరిన బస్సు జలశయం మలుపు వద్ద అదుపుతప్పి రక్షణ గోడను డీ కోట్టి నిలిచిపోయింది. బస్సులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నారు.

బస్సు ఎటువంటి ప్రమాదానికి గురికాకుండా పోవ డంతో ప్రయాణికులు సురక్షితంగా బయటకు వచ్చారు.బస్సుకు ఉన్నా ఇనుప రాడ్డు గట్టిగా నిలిచిపోవడంతోప్రయాణకులందరు సురక్షితంగా బయటపడ గలిగారు. తదుపరి బస్సు డ్రైవర్ చాకచక్యంగా వెనుక్కి తీసుకోని మరల ప్రయాణం సాగించాడు.



## 2024ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి అధికారం దక్కనివ్వం..!

**- జనసేన ఇంచార్జ్ మల్లప్ప**

**ఆదోని,జనవరి 29,ప్రభాతవార్త :** రానున్న 2024 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి అధికారం దక్కనివ్వమని జనసేన ఇంచార్జ్ మల్లప్ప అన్నారు. జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్ప ఆద్వర్యంలో ఆదివారం రాయనగర్‌కు చెందిన సుమారు 40కుటుంబాలు జనసేన సిద్దాంతాలు నచ్చి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మల్లప్ప పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా మల్లప్ప మాట్లాడుతూ జనసేన సిద్దాందాలు నచ్చి రాయనగర్‌కు చెందిన సుమారు 40కుటుంబాలు పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన పనిచేసిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విధివిధానాలు నచ్చి పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వానికి బుద్ధిచెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1,2 తేదిల్లో మంచినీటి సరఫరాకు అంతరాయం

**కర్నూలు మునిస్పల్, జనవరి 29, ప్రభాతవార్త:** మునగాలపాడు నందు గల సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి అశోక్ నగర్ నందు గల ఫిల్టర్ బెడ్స్‌నకు నీటి సరఫరా చేయు 1200 ఎంఎం దయా పైపులైన్ యొక్క లీక్ చేపట్టుట వల్ల కర్నూలు టౌన్‌కు 01-02-2023 నుంచి 02-02-2023 వరకు అనగా బుధ, గురువారాల్లో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడును. నగర ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు.

## నేడు కలెక్టరేట్‌లో స్పందన..

**నంద్యాల, జనవరి 29, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం కలెక్టరేట్ కార్యాలయంలోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ఒకప్రకటలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్‌స్థాయిలో కూడ స్పందన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. సమావేశానికి గైర్హాజరు కాకుండా సమయానికి సమావేశానికి హాజరుకావాలని ఆయన సూచించారు.

# అవినీతి అధికారుల గుండెల్లో గుబులు రేపుతున్న ఎసిబి దాడులు..!

### - పెండింగ్‌లో 100 ఫైళ్లు... అనుమతులు లేని 57 భవనాలు

**జిల్లా కేంద్రమైన నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఎసిబి దాడులకు అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మున్సిపాలిటి పరిధిలో అక్రమంగా 57 భవనాలకు అనుమతులు లేకుండానే భవనాలు నిర్మించారు. పెండింగ్‌లో 100 ఫైళ్లున్నాయి. జిల్లాలో ఎసిబి డిఎస్పీ శివనారాయణస్వామి అధ్వర్యంలో ఐదు బృందాలు పట్టణంలో మకాం వేయడంతో వివిధశాఖల అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. జిల్లా కేంద్రంలో ఉన్న టౌన్‌ప్లానింగ్, మున్సిపల్, రెవిన్యూ, ఇంజనీరింగ్ కార్యాలయాలతో పాటు తహశీల్దార్ కార్యాలయం, రిజిష్టర్ అఫీసు, ఆర్డీఓ అఫీసు, సెల్స్‌ట్యాక్స్, ఆర్టీఓ కార్యాలయం, జిల్లా ఖజానా కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు సెల్‌ఫోన్లు స్విచ్చాఫ్ చేసుకోవడం గమనార్హం.**





**నంద్యాల విద్య, జనవరి 29, ప్రభాతవార్త:**

ఈకార్యాలయాల్లో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ఉన్నతాధికారులతో పాటు అఫీసు సిబ్బంది బిక్కుబిక్కుమంటూ వ్యవహారిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలోని సర్వేయర్లు, బిల్డర్లు ఎసిబి అధికారులు వేస్తున్న కొలతలపై గజ గజ వణికిపోతున్నారు. పట్టణంలోని 42 వార్డుల్లో సచివాలయ సిబ్బంది కూడ అవినీతిలో భాగస్వామ్యం ఉన్నట్లు ప్రజలు అరోపిస్తున్నారు. గతంలో మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది డబ్బులు వసూలుచేశారన్న అరోపణతో ఇద్దరు సచివాలయ సిబ్బందిని, ఒక మేనేజరును, సి-4 క్లర్క్‌ను సస్పెండ్ చేసిన విషయం విధితమే. ఏ ఒక్క అధికారిని కదిలించినా సరైన సమాచారం చెప్పకపోవడం విశేషం. జిల్లాలో పలు కార్యాలయాల్లో ఉన్నతాధికారులు ఎసిబి అధికారులు ఎక్కడ మా కార్యాలయానికి తనిఖీ వస్తారో అంటూ సెలవుల్లో వెళ్లిపోవడం విశేషం. ఇప్పటికే జిల్లాలోని అవినీతి అధికారుల చిట్టాలు ఎసిబి అధికారుల వద్ద ఉన్నట్లు సమాచారం. ఇటీవలే నంద్యాల తెలుగుగంగ ఎఇ ఇంట్లో ఎసిబి సోదాలు చేసి ఆదాయానికి మించిన అస్తులు గుర్తించి సీజ్‌చేసిన సంఘటన విధితమే. ఇంకా పలు శాఖల అధికారులు కూడ ఆదాయానికి మించిన అస్తులున్నవారిపై ఎసిబి అధికారులు దృష్టిపెట్టినట్లు సమాచారం. జిల్లాలో అవినీతి నిర్మూలన కోసం ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎసిబి డిఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగులు ఏవరైనా లంచం అడిగితే తమ దృష్టికి తేవాలని వెంటనే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ప్రభుత్వం అవినీతిపై 14400 అనే నంబరును ఏర్పాటు చేసిందని ఏవరైనా ఈనంబరుకు ఫిర్యాదుచేసినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టంగా ఉత్తర్వులు ఇచ్చింది.



## వేదన.. వీఆర్‌వోల రోదన..!

- పని భారంతో ఉక్కిరి బిక్కిరి..
- ఇతర శాఖల విధులు వారిపైనే..
- సొంత జేబుల నుంచి పెట్టుబడి..
- బిల్లులు మంజూరు చేయని ప్రభుత్వం..
- మానసిక ఒత్తిడితో కుటుంబాలకు దూరం..

**"రెవెన్యూ శాఖలో ఒత్తిడితో సిబ్బంది ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. ప్రధానంగా క్షేత్రస్థాయిలో ఉద్యోగులు అల్లాడిపోతున్నారు.. ఎక్కడ చిన్న తప్పిదం జరిగినా మెమోలు జారీ అవుతున్నాయి.. షోకాజ్ నోటీసులు ఇస్తున్నారు.. ఇటువంటి విధులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న విఆర్‌వోలకు (గ్రామ రెవెన్యూ అధికారులు) ఇప్పడు రీ సర్వే 100 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యాలను నిర్దేశించారు.. అందుకు సంబందించిన వ్యయమంతా వారే పెట్టుకునేలా ఆదేశాలు జారీ చేస్తున్నారు.. ఇవన్నీ మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి.. విధుల్లో సమయపాలన లేకుండా పోతోంది.. రాత్రి పగలు విధుల్లో ఉంటూ కుటుంబ జీవితానికి దూరం అవుతున్నామని ఆందోళన చెందుతున్నారు.. గ్రామ స్థాయిలో విధులు నిర్వహించే విఆర్వోలకు ఇటీవల పనిభారం అధికమైంది.. ఎప్పుడు ఏ బాధ్యత మీద పడుతుందోనన్న ఆందోలన వెంటాడుతోంది..పనిభారం తగ్గించాలంటూ చివరకు వీఆర్వోలు నిరసనకు దిగే దుస్థితి ఏర్పడింది"..**

2లో

**కోసిగి, జనవరి 29, ప్రభాతవార్త** గ్రామస్థాయిలో ఉండే విఆర్వోలు విదులతో పాటు ఆర్థిక ఇబ్బందులకు కూడా గురవుతున్నారు.. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు వినతి పత్రాలను సమర్పిస్తునే ఉన్నారు.. రాష్ట్రస్థాయిలోనూ సమస్యలు చెప్పుకున్నా ఫలితం దక్కడం లేదు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా విఆర్‌వోలు నిరసన వ్యక్తం చేసారు.. తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన ప్రదర్శనలతో తమ మనోభీష్టాన్ని వెల్లడించారు.. తహశీల్దార్లకు వినతి పత్రాలు సమర్పించారు.. అయినా ఉన్నతాధికారుల్లో చలనం కనిపించలేదు.. ప్రభుత్వం ఆదేశించే విధులను గంటల వ్యవధిలోనే పూర్తి చేయాలంటూ ఉన్నతాధికారుల నుంచి ఒత్తిళ్లు ఎదురవుతున్నాయి.. సచివాలయాలు ఏర్పాటైనా గ్రామస్థాయిలో ఉండే విఆర్‌వోలకు తిప్పలు తప్పడం లేదు.. ప్రధానంగా వెబ్ ల్యాండ్ సమస్యలు పరిష్కరించాల్సి వస్తోంది.. దాని కోసం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించాలి.. పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేయాలంటే గతంలో నెలన్నర రోజుల వ్యవధి ఉండేది.. కానీ ఇప్పుడు 21 రోజులకు.. కుదించారు.. అప్పటిలోగా పట్టాదార్ పాస్‌పుస్తకం మంజూరు..

# స్టేషన్ ఎదుట పురుగుల మందు తాగిన.. తల్లీ కొడుకు..!

- కొడుకు మృతి,తల్లి పరిస్థితి విషమం
- శవంతో పోలీస్‌స్టేషన్ ఎదుట బంధువుల ధర్నా
- ఎస్ఐ శంకర్‌నాయక్ సహా 9 మంది పై కేసు నమోదు
- ఎట్టకేలకు ఎస్ఐ సస్పెండ్
- డీఐజీ సెంథిల్ కుమార్, ఎస్పీ రఘువీర్‌రెడ్డి బనగానపల్లెకు రాక



2లో

**బనగానపల్లెరూరల్,జనవరి29,ప్రభాతవార్త:** బనగానపల్లె పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిన్నరాజుపాలెం గ్రామానికి చెందిన కుమ్మరి దస్తగిరి శవంతో బంధువులు ధర్నా నిర్వహించిన సంఘటన తీవ్ర సంచలనం కలిగించింది. శనివారం రాత్రి నుండి ఆదివారం మధ్యాహ్నం వరకు అనేక నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి, డీఐజీ సెంథిల్ కుమార్, నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిల జోక్యంతో సమస్య సద్దుమణిగింది. అధికారులు కూడా ఈ కేసులో బాధ్యులైన ఎస్ఐ శంకర్‌నాయక్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడంతోపాటు ఈ కేసుకు సంబంధించి 9 మంది పై కేసు నమోదుచేసినట్లు కూడా ప్రకటించారు. ఈ సంఘటనకు సంబంధించిన పోలీస్ అధికారులు, మృతుడి బంధువులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం చిన్నరాజుపాలెం గ్రామానికి చెందిన బోయ నాగలక్ష్మమ్మ అదే గ్రామానికి చెందిన గుర్రమ్మ పై డబ్బు విషయంలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో ఎస్ఐ శంకర్‌నాయక్ గుర్రమ్మను స్టేషన్‌కు రావాలని చెప్పడంతో కొడుకు దస్తగిరితో కలిసి వచ్చింది. వారిద్దరు స్టేషన్‌కు రాగానే ఎస్ఐ శంకర్‌నాయక్ దుర్భషలాడడంతో తీవ్ర మనస్థాపానికి గురైన తల్లీ, కొడుకులు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. వీరిని బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా దస్తగిరి మృతి చెందడం జరిగింది. గుర్రమ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో ఆమెను మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దస్తగిరి కుటుంబ సభ్యులు మరియు బంధువులు దస్తగిరి శవంతో శనివారం రాత్రి ధర్నా నిర్వహించారు. ఇందుకు బాధ్యులైన ఎస్ఐ శంకర్ నాయక్‌తోపాటు ఇతర పోలీస్ సిబ్బందిని సస్పెండ్‌చేసి వారి పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబం తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు కావడంతో వారి ఆందోళన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి బీసీ జనార్ధన్‌రెడ్డి రోడ్డు పై బైఠాయించి ధర్నా నిర్వహించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బాధ్యులైన పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలని బీసీ జనార్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అయితే పోలీస్ ఉన్నతాధికారుల జోక్యంతో దస్తగిరి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు. అయితే దస్తగిరి బంధువులు ..

# మహిమాన్వితుడు శ్రీ సిద్దేశ్వరుడు..!

- కోరిన కోర్కెలు తీర్చే దేవుడు సిద్దేశ్వరుడు..
- 31న మహా రథోత్సవం





**హొళగుంద,జనవరి 29,ప్రభాతవార్త** మహిమాన్వితుడు శ్రీ సిద్దేశ్వరుడు..కోరిన కోర్కెలు తీర్చి భక్తుల కొంగు బంగారంగా వెలుగొందుతున్నాడు. హొళగుందలో ఈ నెల 31న శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవం పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం దేవాలయంలో స్వామి వారికి నంది ఉత్సవం భక్తుల మద్య వైభవంగా నిర్వహించారు. 30న సోమవారం గజోత్సవం, 31న మంగళవారం మహా రథోత్సవం, ఫిబ్రవరి 1న లంకాదహనం, 2న వసంతోత్సవం నిర్వహిస్తున్నట్లు వంశపారంపర్య ఆలయ ధర్మకర్త రాజా పంపన్నగౌడ్ తెలిపారు. ఈ ఉత్సవాలకు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండ కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇందుకు తగ్గట్లు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రథోత్సవం, లంకాదహనంతో పాటు పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు అలంకరించనున్నాయని రాజా పంపన్నగౌడ్ తెలిపారు. గడినాడ సంఘం ఆద్వర్యంలో కలియుగదల్లి గర్దిసిద కరణ అర్జునుడు అనే కన్నడ సామాజిక నాటకాన్ని ప్రదర్శిస్తున్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆలూరు సిఐ ఈశ్వరయ్య ఆద్వర్యంలో ఎస్ఐ అబ్దుల్ జహీర్ తన సిబ్బందితో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**పారిశుద్ద పనులు చేపట్టాం :** శ్రీ సిద్దేశ్వర స్వామి ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ తేరుబజార్, ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి పంచాయతీ సిబ్బందితో ముళ్లపొదలు, చెత్తాచెదారాన్ని, పిచ్చిమొక్కలు తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ తెలిపారు.

**చురుగ్గా ఏర్పాట్లు :** రాజాపంపన్నగౌడ్, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త శ్రీ సిద్దేశ్వర స్వామి ఉత్సవాల నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజాపంపన్నగౌడ్ తెలిపారు. లంకాదహనం కార్యక్రమానికి ప్రత్యేకంగా బాణాసంచా సిద్దం చేస్తున్నామన్నారు. రథోత్సవం సాఫీగా సాగడానికి, భక్తులు తిలకించడానికి తేరువీధిని బాగు చేశామన్నారు. శ్రీ సిద్దేశ్వర స్వామి ఎంతో మహిమ కలవాడని మండల ప్రజలతో పాటు కర్ణాటక ప్రజలు కూడా కొలుస్తారని తెలిపారు.



## జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందాం

**- మళ్లీ సంక్షేమ పథకాలు తీసుకుందాం**

**- గడప గడపకు లో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**

**కల్లూరు,జనవరి29,ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన జగనన్నను వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ముజఫర్‌నగర్‌లోని 91వ సచివాలయం 35వ వార్డు పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పూలమాలలువేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అక్కడక్కడా నీటి సమస్య, కాలువల సమస్య, రోడ్డు సమస్య ఉందని ప్రజలు తెలిపారు. వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ప్రజలకు తెలిపారు. అలాగే స్థానిక వార్డు కార్పొరేటర్ మాధురి మాట్లాడుతూ వార్డులో ఉన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అక్కడి ప్రజలకు తెలిపారు. అలాగే సంక్షేమ పథకాలు అందరికి అందేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతిఒక్కరు ప్రభుత్వ పథకాలు అందేలా చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఇంకా వార్డులో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కార్పొరేటర్ సాపూరి మాధురి, సాపూరి వీరయ్య, 32వ వార్డు కార్పొరేటర్ సాన శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకుడు సందెపోగు శివ, పెద్దటేకూరు హనుమంతరెడ్డి, 35వ వార్డులోని వైఎస్సార్‌సీపీ నాయకులు, పలువురు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వేదన.. వీఆర్వోల రోదన..!

**తరువాయి..** చేయకపోతే వీఆర్వోలనే బాధ్యులను చేస్తున్నారు.. క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి క్లియరెన్సు ఇస్తేనే పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు అవుతోంది..

**రీ-సర్వే ఉచ్చులో వీఆర్వోలు:**

ప్రభుత్వం జగనన్న భూ రక్ష పథకంలో గ్రామాల్లో రీ-సర్వే నిర్వహిస్తోంది.. అందుకోసం ఇతర ప్రాంతాల నుంచి సిబ్బందిని నియమిస్తున్నారు.. వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించే బాధ్యత వీఆర్వోలపై పడుతోంది.. మరోవైపు రీ సర్వేకు అవసరమయ్యే వ్యయాన్ని వారే భరిస్తున్నారు.. గ్రామస్థాయిలో ప్రాథమికంగా నిర్వహించిన సర్వేకు గరిష్టంగా రూ.50 వేల వరకు సొంత సొమ్ములు వెచ్చిస్తున్నారు.. పూర్తిస్థాయిలో సర్వే నిర్వహిస్తే మరింత ఆర్థిక భారాన్ని మోయాల్సి ఉంటుందని వాపోతున్నారు..సర్వే నిర్ణీత వ్యవధిలోనే పూర్తి చేయాలన్న ఒత్తిడి అధికమవుతోంది.. ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకు పైసా బిల్లు మంజూరు చేయలేదు. అంతా రెవెన్యూ ఉద్యోగులే భరిస్తున్నట్లు తెలుస్తోంది.. రీ సర్వేలో భాగంగా సర్వేయర్లతో క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించాల్సి వస్తోంది.. ఒకవైపు పని ఒత్తిడి ఎదురవుతుంటే మరో వైపు ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నారు..

**ధాన్యం కొనగోలు బాధ్మయత అంతా వీఆర్వోలదే:**

ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో ఎన్నడూ లేని విధంగా కొన్నిచోట్ల వీఆర్వోలను కస్టోడియన్లుగా నియమించింది.. రైస్ మిల్లుల వద్ద కస్టోడియన్ అధికారులుగా బాధ్యతలను వారు నిర్వహిస్తున్నారు.. పలు చోట్ల ధాన్యం కొనుగోలు సక్రమంగా సాగడంలేదు.. తేమ శాతంలో తేడా ఉంటుంది.. రైతు భరోసా కేంద్రాలకు రైస్ మిల్లుల వద్ద తేమ శాతానికి పొంతన కుదరడం లేదు.. దీంతో వీఆర్వోలే కస్టోడియన్లుగా సమస్యను పరిష్కారించాల్సి వస్తోంది.. నిత్యం కొనుగోలు బాధ్యతలు నిర్వహిస్తూ ఒత్తిడికి గురవుతున్నారు.. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో సర్యటించి తప్పులు జరిగితే కస్టోడియన్ అధికారులను బాధ్యులను చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు..ఇటువంటి హెచ్చరికలతో వీఆర్వోలు బెంబేలెత్తిపోతున్నారు..

**సంబంధం లేని విధులు:**

రెవెన్యూ శాఖకు సంబంధం లేని బాధ్యతలు ఇప్పుడు వీఆర్వోలు నిర్వహించాల్సి వస్తోంది.. జగనన్న ఇళ్ల స్థలాలకు సంబందించి ఈకేవైసి నిర్వహించడంలో వీఆర్వోలే ప్రధాన భూమిక పోషిస్తున్నారు..కొంత కాలం పాటు దీనిలోనే నిమగ్నమయ్యారు.. అంతలోనే లబ్ధిదారులు ఇళ్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలంటూ ఆదేశాలు వస్తున్నాయి.. ఆ బాధ్యత కూడా వారిపైనే పడుతోంది.. వ్యవసాయ గణంకాల విధులను కూడా నిర్వహిస్తున్నారు.. ఈ-క్రాప్ నమోదుతో పాటు వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి గణాంకాలు సిద్ధం చేయాల్సి వస్తోంది.. ఇటువంటి బాధ్యతలతో పాటు ప్రతి నిత్యమం నిర్వహించాల్సి న విధులు అనేకం ఉంటున్నాయి.. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఓబిసి, ఈడబ్ల్యూఎస్, ఎఫ్ఎంసి, వ్యవసాయ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాల్సి ఉంటుంది.. వీటికి తోడు ప్రకృతి వైపరీత్యాలు ఎదురైతే క్షేత్రస్థాయిలో బాధ్యత అంతా వారిపైనే పడుతోంది.. జాతర సమయాల్లో దేవాలయాల వద్ద, నదీ పొంగితే తీర ప్రాంతాల్లో వీఆర్వోలను నియమిస్తున్నారు. దీనికి తోడు ప్రతి సోమ, గురు వారాల్లో సమావేశాలు ఉంటున్నాయి.. ఎన్నికల విధులు తప్పడం లేదు.. స్పందనలో సెల్ఫీ ఫోటో తప్పని సరి చేసారు.. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైతే పరిరక్షించే బాధ్యత కూడా వీఆర్వోలదే.. ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కకు మించి విధులతో పాటు మానసిక ఒత్తిడికి ఎదుర్కొంటున్నారు..రాష్ట్రస్థాయి అధికారులకు సైతం సమస్యలు చెప్పుకున్నా పరిష్కారం లభించడం లేదని వాపోతున్నారు.. ప్రస్తుత ప్రభుత్వంలో అన్ని శాఖల విధులను వీఆర్వోలే నిర్వహించాల్సి వస్తోంది..

## ‘ధరల పెంపుతో సామాన్య ప్రజలపై భారం ..’



**పెట్నికోట(కొలిమిగుండ్ల), జనవరి 29, ప్రభాతవార్త**

వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అన్ని విధాలా పన్నులు, ధరలు పెంచడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం పడిందని కొలిమిగుండ్ల మండల తెలుగు యువత అధ్యక్షులు హుస్సేన్‌రెడ్డి పెర్కొన్నారు. ఆదివారం మండలంలోని పెట్నికోట గ్రామంలో హుస్సేన్‌రెడ్డి టిడిపి కార్యకర్తలతో కలిసి 'రాష్ట్రానికి ఇదేం కర్మ ..' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించారు. ప్రభుత్వం పెంచిన పన్నులు, ధరలపై ప్రజల బాధలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీసీ జనార్ధనరెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హుస్సేన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, పెద్ద ఎత్తున టిడిపి యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టేషన్ ఎదుట పురుగుల మందు తాగిన.. తల్లీ కొడుకు..!

**తరువాయి..** మార్చురీ గదికి తాళం వేసి ఆదివారం ఉదయం నుండి ఆందోళనలు కొనసాగించారు.మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి,తెలుగుదేశం వర్గీయులు,మృతుడి బంధువులు వైద్యశాలకు చేరుకోవడంతో పరిస్థితి విషమించింది.శవపరీక్షకు మృతుడి బంధువులు అంగీకరించలేదు.తమకు న్యాయం జరిగేంతవరకు ఆందోళన నిర్వహిస్తామని తేల్చి చెప్పారు.పరిస్ థితిని అదుపు చేసేందుకు ఆళ్లగడ్డ డీఎస్పీ సుధాకర్‌రెడ్డి,కోవెలకుంట్ల సీఐ నారాయణరెడ్డి,బేతంచెర్ల సీఐ ప్రీతమ్‌రెడ్డి,అవుకు ఎస్ఐ జగదీశ్వరరెడ్డి,ప్యాపిలి ఎస్ఐ రాకేష్,కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి,కోవెలకుంట్ల ఎస్ఐ వెంకటరెడ్డి,సంజామల ఎస్ఐ ప్రతాప్,బనగానపల్లె ఎస్ఐ పి.రామిరెడ్డి,రేవనూరు ఎస్ఐ మహమ్మద్ రిజ్వాన్‌లు తదితరుల పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు,సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బనగానపల్లెకు తరలివచ్చి పరిస్థితిని అదుపు చేశారు.అయినప్పటికి పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో డీఐజీ సెంథిల్ కుమార్,ఎస్పీ రఘువీర్‌రెడ్డిలు బనగానపల్లెకు వచ్చారు.వారు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డితో కలిసి మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో మృతుడి బంధువులు దస్తగిరి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు అంగీకరించారు.బనగానపల్లె పోలీస్‌స్టేషన్‌లో డీఐజీ సెంథిల్ కుమార్,ఎస్పీ రఘువీర్‌రెడ్డిలు ఎస్ఐ శంకర్‌నాయక్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.అలాగే ఈ కేసుకు సంబంధించి 9 మంది పై కేసు నమోదు చేసినట్లు కూడా తెలిపారు.పోస్టుమార్టం అనంతరం దస్తగిరి మృతదేహాన్ని వారి స్వగ్రామం చిన్నరాజుపాలెనికి తరలించారు.మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి,ఆళ్లగడ్డ డీఎస్పీ సుధాకర్‌రెడ్డి,బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు, బేతంచెర్ల సీఐ ప్రీతమ్‌రెడ్డి,కోవెలకుంట్ల సీఐ నారాయణరెడ్డి,ఎస్ఐలు పి.రామిరెడ్డి, జగదీశ్వరరెడ్డి, రామాంజనేయరెడ్డి,పలువురు పోలీస్ అధికారులు,సిబ్బంది చిన్నరాజుపాలెంకు వెళ్లారు.మృతుడి బంధువులు దస్తగిరి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.పోలీస్‌స్టేషన్‌లో సివిల్ పంచాయతీలు చేయరాదని తాము చెబుతున్నా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పోలీస్‌స్టేషన్ కేంద్రం పంచాయతీలు చేస్తున్నారని కొన్ని సందర్భాల్లో ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయని ఎస్పీ చెప్పారు.మరొకసారి సివిల్ పంచాయతీలు చేయకుండా పోలీస్ అధికారులందరూ జాగ్రత్తగా వారి విధులు నిర్వహించాలని ఆదేశించారు.మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతమయితే పోలీస్ అధికారులు,సిబ్బంది పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు.

## జిల్లా స్థాయి కబాడీ పోటీలను ప్రారంభించిన కోట్ల హర్ష



**గూడూరు, జనవరి 29, ప్రభాతవార్త :** గూడూరు మండలం పొన్నకల్లు గ్రామంలో వెలసిన అయ్యకొండ మిన్నల్లా స్వామి ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం జరిగిన జిల్లా స్థాయి కబాడీ పోటీలను నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబాడీ క్రీడాకారులు గెలుపోటములను సామానంగా చూడాలన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయన మిన్నల్లా స్వామిని సందర్శించి ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యవర్గ సభ్యులు సంధ్య విక్రమ్‌కుమార్, వైకాపా నాయకులు తిమ్మారెడ్డి, మహేశ్వరరెడ్డి,కౌన్సిలర్లు కుమార్,గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద కుమ్మరికి ఆర్థిక సహాయం అందజేసిన శాలివాహన సంక్షేమ సంఘం



**బనగానపల్లె, జనవరి29, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన కాకనూరు వెంకటేశ్వర్లు కుమారుడు నరేంద్రకు పట్టణానికి చెందిన శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు.గడిచిన కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ హైస్కూల్ దగ్గర రోడ్డు పై కుండలు అమ్ముకుంటూ నరేంద్ర ఆయన భార్య లక్ష్మిప్రసన్నలు జీవనం సాగిస్తున్నారు.ఇందులో భాగంగా తాడిపత్రి,ఆళ్లగడ్డ,జమ్మలమడుగు ఇలా అనేక దూర ప్రాంతాల నుండి కుండలు కొని తెచ్చుకుని వాటిని విక్రయిస్తుంటారు.ఈ మేరకు నరేంద్ర ఆటోలో దాదాపు రూ.20వేలు విలువచేసే కుండలు వేసుకుని తాడిపత్రి నుండి బనగానపల్లెకు వస్తుండగా అవుకు మండలం రామాపురం దగ్గర ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టడంతో కుండలు మొత్తం పగిలిపోయి సుమారు రూ.20వేలు నష్టం వాటిల్లింది.ఈ సందర్భంగా నష్టపోయిన నరేంద్ర దంపతులకు బనగానపల్లె నియోజకవర్గ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం వారు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాబయ్య,సురేష్,శివరామ్, నాగరాజు,రవి,అన్నవరం సూరి తదితరులు పాల్గొన్నారు.

## తాలుకా ఎపిడబ్ల్యుజె కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**గూడూరు, జనవరి 29, ప్రభాతవార్త :** స్థానిక స్త్రీశక్తి కార్యాలయంలో ఆదివారం కోడుమూరు తాలుకా ఎపిడబ్ల్యుజె కార్యావర్గం ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎపిడబ్ల్యుజె అధ్యక్షుడు నాగరాజుగౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి,ఐజెయు కౌన్సిల్ సభ్యులు కొండప్ప,నాగరాజులు హాజరయ్యారు. జిల్లా నేతల మధ్య జరిగిన కార్యవర్గం ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగింది. కోడుమూరు తాలుకా ఎపిడబ్ల్యుజె అధ్యక్షుడుగా ఎబిఎన్ నాగేంద్ర,ప్రధానకార్యదర్శిగా శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాసుల నాయుడు,ఉపాధ్యక్షులుగా సి.బెళగల్ సత్యారెడ్డి, సహాయాకార్యదర్శులుగా గూడూరు కిరణ్,సి.బెళగల్ దస్తగిరి,కోశాధికారిగా మహేష్‌శెట్టి,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఖాదర్,కార్యవర్గ సభ్యులుగా పక్కీరప్ప, లక్ష్మన్న,జిలాని,కోడుమూరు వెంకటేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా నేతలు మాట్లాడుతూ ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధించుకోగలమన్నారు. కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజె జిల్లా సహాయకార్యదర్శి సతీష్,జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు,కోడుమూరు మండల శాఖ సభ్యులు మద్దూరు శ్రీనివాసులు, ఉరుకుందు,రాజు,నారాయణ,సోమేష్,రాముడు,గంగాధర్,వెంకటేష్,ఈశ్వరయ్య ఆచారి,రాజేష్,షఫి, రమేష్,బాలుహరిశ్చంద్రుడులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పధకానికి దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి29, ప్రభాతవార్త :**

శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకానికి డిల్లి వాస్తవ్యులు యేగేంద్రకుమార్ మోడీ అనుదాత రూ.1,00,000/-ల విరాళము,అదే విధంగా ప్రకాశం జిల్లా వాస్తవ్యులు వాకా రవిశంకర్‌రెడ్డి అనుదాత రూ.1,01,100/-లను విరాళంగా,అదే విధంగా మహరాష్ట్రా వాస్తవ్యులు శివాజీ ఆనందా సవాంట్ దంపతులు రూ.2,02,232/-లను విరాళంగా ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్నకు, సహయకార్యనిర్వహాణాదికారి మల్లయ్యకు దాతలు విరాళమును ముగ్గురు దాతలు విడివిడిగా అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## వేమన సాహిత్యంపై రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు



**కర్నూలు విద్య, జనవరి 29, ప్రభాతవార్త:** తన పద్యాలతో భారతీయ సమాజాన్ని చైతన్యం దిశగా నడిపించిన మహాకవి వేమన సాహిత్యంపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో సాహిత్య గోష్టులు నిర్వహిస్తున్నామని సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మహన్ అన్నారు. నగర అధ్యక్షులు అయ్యన్న అధ్యక్షతన కార్మిక కర్షక భవన్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వేమన సాంఘీక, తాత్విక సాహిత్యం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నదని, వేమన పద్యాలు ఒక శతాబ్దం నుండి ఎనో న భారతీయ బాషల్లోకి అనువదించబడుతున్నవని విదేశీ బాషల్లోకి అనువదించి ప్రపంచ పౌరులకు వేమన సాహిత్యం ద్వారా అందించిన నైతికత మానవతా విలువల్ని నేర్పుతున్నాయన్నారు. నాలుగు దశాబ్దాల నాటి వేమన సాహిత్య ప్రభావమే తెలుగు నాట అధునిక అభ్యుదయ ప్రజాసాహిత్య నిర్మాతలకు కొంగుబంగారమైందన్నారు. వేమన సాహిత్యాన్ని ప్రజల్లో వ్యాపింపజేయడానికి ఇప్పటికే చాందసవాదులు కుట్రపన్నుతున్నారని వేమన అంతరాలు, అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నాడన్నారు. ఏ కులానికి ఏ మతానికి చెందినా ఏ బాష మాట్లాడినా మానవులందరు సోదరులే, వారిలో శ్రమించే కష్టజీవులే ఉత్తములని వేమన సాహిత్యం ద్వారా విధితమవుతుందన్నారు. సాహితీ స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి అవుల బసప్ప మాట్లాడుతూ వేమన భావాలని విస్తృత పరిచి మెరుగైన సమాజం కోసం కృషిచేస్తామన్నారు. సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి అవుల చక్రపాణియాదవ్, సహాయ కార్యదర్శి పెరికల రంగస్వామి, ఉపాధ్యక్షులు డి పార్వతయ్య, కవితా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే భాజపా లక్ష్యం..

**:- 2024లో బిజెపి పతకాన్ని ఎగురవేద్దాం**

**:- బిజెపి క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ కె కపిలేశ్వరయ్య**



**పత్తికొండ, జనవరి 29, ప్రభాతవార్త :** ప్రజాసంక్షేమమే భాజపా లక్ష్యమని బిజెపి క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ కె కపిలేశ్వరయ్య అన్నారు. ఆదివారం పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఈడిగ రంగాగౌడ్ ఆద్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కపిలేశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా సంక్షేమ పథకాలు అన్నీ కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆద్వర్యంలో కేంద్రప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులేనని వివరించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అనేక పథకాలకు కేంద్రప్రభుత్వం నిధులు ఉపయోగించుకుంటున్నప్పటికీ ఎక్కడ కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫోటో,కేంద్రం నిధులు అని పథకాల్లో ఏర్పాటు చేయడం లేదన్నారు. అయితే వీటన్నింటినీ రాష్ట్రప్రజలు గమనిస్తున్నారని రాబోయే 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం భాజపా పతాకాన్ని ఎగురవేసేందుకు బూత్ కమిటీలు,శక్తి కేంద్ర ఇంచార్జులు,పన్నా ఇంచార్జలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో జరుగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా పార్టీ బలపరిచిన నగరూరు రాఘవేంద్రను గెలిపించేందుకు ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండి మల్లికార్జున,సీనియర్ నాయకులు పూనా మల్లికార్జున,మాజీ కార్పొరేటర్ సారాయి రంగస్వామి,మాజీ జిల్లా అధ్యక్షుడు సందడి సుధాకర్,ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు హోసూరు బ్రహ్మయ్య,లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు అడ్వకేట్ నగేష్,మండల అధ్యక్షుడు శంకరయ్యఆచారి,గోరంట్ల రామాంజనేయులు,కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు సిసి రంగన్న,కరణం చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

## జీఓ నం.3 విడుదల పట్ల హర్షం



**నంద్యాల రూరల్, జనవరి 29, ప్రభాతవార్త:** సివిల్ సప్లయి హమాలి కార్మికులకు అనుకూలంగా జీఓ నం.3ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం పట్ల సిఐటియు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిఐటియు నాయకులు తోట మద్దులు, లక్ష్మణ్‌లు మాట్లాడుతూ హమాలి కార్మికుల కూలీ వేతనాలు పెంచాలని, పెండింగ్‌లో వున్న ఈఎస్ఐ కేసులను ఉపసంహరించుకోవాలని, దసరా బోనస్ చెల్లించాలని, పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ గతంలో అనేక అందోళనలు పోరాటం చేసిన ఫలితంగా ప్రభుత్వం జీఓ నం.3ను విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సివిల్ సప్లయి హమాలి నాయకులు గోపాల్, కార్మికులు దస్తగిరి, కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయ సాహిత్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి

**- ప్రముఖ కవి,రచయిత వెంకట కృష్ణ**



**పత్తికొండ, జనవరి 29, ప్రభాతవార్త :** అభ్యుదయ సాహిత్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రముఖ కవి,రచయిత వెంకట కృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక శాంతి టాలెంట్ స్కూల్‌లో అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు కలం ప్రహ్లాద అధ్యక్షతన అరసం జిల్లా తృతీయ మహాసభలు జరిగాయి. ఈ సభలకు ముఖ్య వక్తలుగా ఆధునిక కవిత్వం గురించి ప్రముక కథకులు డాక్టర్ యం హరికిషన్ కర్నూలు జిల్లా చరిత్ర గురించి,అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ అరసం సాహితీ ప్రస్థానం మరియు ప్రణాళిక గురించి వివరించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ నవల రచయిత అజీజ్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్యలు హాజరయ్యారు. కర్నూలు జిల్లాలో ఆధునిక,అభ్యుదయ కవిత్వం మరియు కథ ఇంకా అధ్యయనంలో నుంచి వికాసం చెంది విస్తృతం కావాల్సిన అవసరం ఉందన్నారు. నూతన సాహిత్యం వైపు అడుగులు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించిన వారికి మొమెంటోలు అందచేశారు. ఈ సభలో జెవి కృష్ణయ్య రచించిన హేతువాదం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అరసం జిల్లా ఉపాధ్యక్షులు ముర్తుజా,అరసం కార్యదర్శి జహీర్ అహ్మద్,పుల్లా రామాంజనేయులు,రామ్మోహన్‌రెడ్డి,సుంకన్న,చంద్ర శేఖర్‌రెడ్డి,మల్లికార్జున,నాగరాజులు పాల్గొనా న్నరు.

## ఫోర్ వే పనులను పరిశీలించిన నగర పంచాయతీ చైర్మన్



**బేతంచెర్ల, జనవరి29, ప్రభాతవార్త:** నగర పంచాయతీ పరిధిలోని అయ్యలచెరువు నుండి బనగానపల్లె రహదారిలోని కస్తూర్బా పాఠశాల వరకు వేస్తున్న ఫోర్ వే పనులను నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి ఆదివారం పరిశీలించారు.నాణ్యతతో రహదారి పనులను శరవేగంగా పూర్తి చేయాలని గుత్తేదారులతో,అధికారులతో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి సహకారంతో నగర పంచాయతీలోని అన్ని రహదారులను పూర్తి చేసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

## యువగళంకు అత్యంత ప్రజాధారణ



**దేవనకొండ, జనవరి 29, ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అత్యంత ప్రజాధారణ వస్తుందని టిడిపి మండల నాయకులు గుండ్లకొండ రామదాసుగౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన చరవాణి ద్వారా విలేకర్లతో మాట్లాడుతూ గత రెండ్రోజుల క్రితం కుప్పం నుండి ప్రారంభించిన యువగళం పాదయాత్ర ఆరంభం నుండి నేను పాల్గొన్నానని అయితే వైకాపా ప్రభుత్వంపై విరక్తి చెందిన రాష్ట్ర ప్రజలు కసితో ఉన్నారని ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైకాపా ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కొరకు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయాన్ని ఎవ్వరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.

## మృతురాలి కుటుంబానికి రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

**- బ్రహ్మారెడ్డి వైద్యశాలను తక్షణమే సీజ్ చేయాలి - సీపీఐ**



**బేతంచెర్ల, జనవరి29, ప్రభాతవార్త:** పట్టణంలోని బ్రహ్మారెడ్డి వైద్యశాల నందు డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రమాదేవి పై హత్య కేసు నమోదుచేసి హాస్పిటల్‌ను సీజ్ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి యన్నా భార్గవ్,సహాయ కార్యదర్శులు తాలుకా తిరుమలేష్,దస్తగిరి,ఏఐఎస్ఎస్ జిల్లా ఉపాధ్యాక్షులు ఉదయ్,సీపీఐ నాయకులు హెచ్.మారుతి,అబు ద్ల్ కలాంలు ఆదివారం డిమాండ్ చేశారు.స్థానిక సీపీఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సాక్షిగా అక్రమ సంపాదనకై వైద్య నిబంధనలకు వ్యతిరేకంగా నిండు గర్భిణీకి అబార్షన్ కోసం చేసిన వైద్యం వికటించి మండలానికి చెందిన మహిళ మృతి చెందిందన్నారు.మహిళ మృతికి కారణమైన బ్రహ్మారెడ్డి వైద్యశాల వైద్యురాలు రమాదేవి పై తక్షణమే హత్య కేసు నమోదుచేసి ఆసుపత్రిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.74సంవత్సరాల గణతంత్ర రాజ్యాంగ రాజ్యంలో కనపడలేదా నీకు పౌరుల పురిటినొప్పుల స్వతంత్ర భారతమా నేటికి పౌరుల బతుకులు మారకా సరైన వైద్యం అందక సామాన్య,పేద,మధ్య తరగతి ప్రజల దైనందిక జీవితాలతో చెలగాటమాడుతున్న వైద్యశాలలు తనకు తాను ఒక నియంతగా వ్యవహరిస్తున్న వైద్యురాలి పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.బాధిత కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు.ఈ విషయాన్ని గుట్టుచప్పుడు కాకుండా బాధితులకు నయనాభయనా చెప్పి రాజీ చేసి వైద్యురాలికి అండగా నిలబడిన నాయకులరా మిమ్మల్ని ఎవరు ప్రశ్నించారు ప్రశ్నించేవారు ఏమి చేయాలే మాకు తెలుసుని భరోసా ఇవ్వడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.ఇలాంటి హంతకులకు అండగా నిలబడ్డం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని వారన్నారు.ఇప్పటికైనా మృతురాలి కుటుంబానికి రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి నలుగురు పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్యను అందించేలాగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దశలవారిగా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## మధ్యాత్మ అరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుంది




**కర్నూలు విద య, జనవరి 29, ప్రభాతవార్త:** జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరాలను తెలుసుకోవడం ద్వారా మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందని ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులు తెలిపారు. ఆదివారం కల్లూరు మండలంలోని అయ్యవారి నాగులాపురం గ్రామం, డ్రైవర్స్ కాలనీలో త్రైత సిద్దాంతం-ప్రభోదసేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కల్లూరి కమిటీ అధ్వర్యంలో " త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార యక్రమంలో త్రిమత ఏకైక గురువు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోధానంద యోగీశ్వర్‌ల మాట్లాడుతూ భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తి యోగ అధ్యాయంలో 16,17 శ్లోకాలు త్రైత సిద్దాంతానికి అధారమని త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కుల మతాలను రూపుమాపడానికి ప్రజల మధ్య అసమానతలను తొలగించడానికి సర్వమతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజల్లో దైవభక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కల్లూరి కమిటీ అధ్యక్షులు పురుషోత్తమ్, సభ్యులు నాగభూషణం, శివ, శేషు, హర్ష, నాగసుంకన్న, అనిల్, సుధాకర్, ఈశ్వరయ్య,చరణ్, అక్షిత్, ఆశోక్, అవినాష్, లత, మౌనిక, పూజిత, వరలక్ష్మీ, లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి సేఫ్ సిటి పోలీసుల స్పందన భేష్..

**: సత్వరమే స్పందించిన.. త్రీటౌన్ గస్తీ పోలీసులను జిల్లా ఎస్పీ అభినందన....**



**కర్నూలు క్రైమ్, జనవరి, 29, ప్రభాతవార్త :** త్రీ టౌన్ గస్తీ పోలీసులు శనివారం రాత్రి ఆకతాయిల నుండి మెడిసిన్ విద్యార్థినులను సేఫ్ చేసి జిల్లా బాస్ చేత శభాష్ అనిపించుకున్నారు. వివరాల్లోకి వెళితే కర్నూలు మూడవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఎన్టీఆర్‌సర్కిల్ అత్యవసర నిమిత్తం శనివారం అర్ధరాత్రి 1.30 గంటలకు మెడిసిన్ విద్యార్థినులు కొత్త బస్టాండ్‌కు వెళ్ళడానికి వేచి ఉన్నారు. సెకండ్ షో సినిమా చూసి అటువైపు నుండి ఆకతాయిల బ్యాచ్ ఒకటి వచ్చింది. అయితే ఈ మెడిసిన్ అమ్మాయిలు ఆ బ్యాచ్ బారిన పడి ఇతరత్ర సమస్యల్లో ఇరుక్కోక ముందే త్రీటౌన్ గస్తీ పోలీసులు ఆకతాయిల ఆగడాలు పసిగట్టారు వెంటనే మెడిసిన్ విద్యర్థినుల వద్దకు చేరుకుని వారికి అండంగా ఉంటూ భద్రత కల్పించారు. వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా స్థానిక ఎన్టిఆర్ సర్కిల్ నుండి ఆర్టిసి బస్టాండ్‌కు బస్సు ఎక్కించి జాగ్రత్తగా పంపించారు. ప్రమాదాన్ని పసిగట్టి సత్వరమే స్పందించిన మూడవ పట్టణ పోలీసులకు జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు. అలాగే ఆపరాత్రి తమకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్పందించి అండగా నిలిచినా పోలీసులకు మెడిసిన్ విద్యార్థినులు కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళా భద్రతకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. ఏక్కడైనా సమస్యలు ఎదురైతే పోలీసు వెబ్ సైట్ లో కర్నూలు సేఫ్ సిటి లింకు ను క్లిక్ చేసి సమస్యను తెలియజేయవచ్చన్నారు. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ దిశ యాప్ డౌన్లోడ్ చేసి అత్యవసర పరిస్థితుల్లో దిశ యాప్ ద్వారా సమస్యను తెలియజేయవచ్చన్నారు. కర్నూలును సేఫ్ సిటిగా తీర్చిదిద్దేందుకు రాత్రి గస్తీని పటిష్టం చేశామని ఎస్పీ తెలిపారు. మహిళల భద్రతకు పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉండి సత్వరమే స్పందిస్తూ ప్రజల్లో భద్రతను భరోసా ను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.

ముక్కలు ముక్కలుగా విరిగిన ఎముకలకు..

# కిమ్స్ వైద్యుల చికిత్స

**కర్నూలు న్యూసిటి, జనవరి 29, ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ముక్కలు ముక్కలుగా విరిగిన ఎముకలు తుంటి, బంతిగిన్నె కీలు బాగా దెబ్బతినడంతో షేక్ రఫీక్ అనే యువకుడికి కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతం చేశారు. శస్త్రచికిత్స విజయవంతం కావడంతో యువకుడు తనసొంత కాళ్ళపై నడిచి చూపించాడు. ఈసందర్భంగా ఆర్థోపెడిక్ వైద్యునిపుణులు డా.పి కిరణ్‌కుమార్, డా.గణేష్‌రెడ్డిలు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రఫీక్ కదలలేని పరిస్థితుల్లో ఇతర పట్టణాల్లోని వివిధ ఆసుపత్రులకు తీసుకెళ్లినా ప్రమాద తీవ్రత దృష్ట్యా ఎక్కడ కూడ చికిత్సకు అంగీకరించలేదు. చివరకు కిమ్స్ ఆసుపత్రికి రాగా ఎంఆర్ఐ తీయగా తుంటి ఎముకలోని బంతిగిన్నె కీలుతోపాటు దానికి అధారంగ వుండే ఎముక కూడ తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. దీంతో సేఫ్ సర్జికల్ డిస్‌లోకేషన్ అనే అరుదైన ప్రక్రియను ఉపయోగించి విరిగిన ముక్కలన్నింటిని ఒకచోటకు చేర్చి పునరుద్దరించినట్లు వారు తెలిపారు. ఇలా తుంటి ఎముకలోని బంతిగిన్నె కీలు, దానికి అధారంగా ఉంటే ఎముక రెండు దెబ్బతినడం అత్యంత అరుదైన సంఘటన అని తెలిపారు.



## నేడు గడప గడపలో పర్యటించనున్న కాటసాని



**కోవెలకుంట్ల, జనవరి 29, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలోని ఒకటవ సచివాలయం యంయల్ఎ కాటసాని గడప గడపకు కార్యక్రమము నిర్వహిస్తున్నారు. ఈ సచివాలయ పరిదిలో నేడు, రేపు 30, 31తేదిల్లో అయన పర్యటిస్తారు. 30వ తేది ఉదయం 7.30 నమిషాలకు సీతారామనగరు అర్ఓ ప్లాంటు నుండి కార్యక్రమం ప్రారంభము అవుతుందని పట్టణ ఉపసర్పంచు సూర్యానారాయణరెడ్డి చెప్పారు. మరుసటి రోజులు కూడా అంటే 31వ తేది ఉదయమే కార్యక్రమము అరంభము అవుతుందని చెప్పారు కావున మండల పరిదిలోని అన్ని శాఖలఅదికారులు పట్టణంలోని యంపిటిసిలు వార్డు మెంబర్లు హాజరు కావాలని అయన కోరారు.

## ఫిబ్రవరి 1 నుండి కౌలుట్ల చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**- భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తాం**
**- కార్య నిర్వాహణ అధికారి చంద్రశేకర్‌రెడ్డి**



**దేవనకొండ, జనవరి 29, ప్రభాతవార్త**
మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వుఫారెస్టులో వెలసిన కౌలుట్ల చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరుగుతున్నట్లు దేవాదాయశాఖ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో ఎత్తైనకొండలు, అహ్లాదకరమైన పచ్చని వాతావరణంలో కౌండిన్య ఆశ్రమంలో వెలసిన కౌలుట్ల చెన్నకేశవ స్వామి ఉత్సవాలు ప్రతిఏటా మాఘమాసంలో(ఫిబ్రవరి) నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలకు జిల్లా నలుమూలల నుండి భక్తాదులు అధిక సంఖ్యలో తరలివస్తారు. పురాతన కాలంలో కొందరు మహర్షులు ఇక్కడ ఒక వర్ణశాలను నిర్మించుకొని తపస్సు చేస్తుండగా పాండవుల మునిమనవడైన జనమేజయుడు వేటకై వచ్చి ఈ ఆశ్రమంలో విశ్రమించాడు. తనకు ఈ ప్రదేశంలోఒక దేవాలయాన్ని నిర్మించమని చెప్పారని వెంటనే ఆయన ఈ విషయాన్ని కౌండిన్య మహర్షులకు తెలిపి ఆయన అంగీకారంతో చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ట చేసి ఆలయాన్ని నిర్మించారు. క్రమేన ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. కొంతకాలానికి దేవాలయానికి చుట్టుపక్కల గ్రామాల గోపబాలకులు గోవులను మేపుకునేందుకు ఈ ప్రాంతానికి వచ్చేవారు ఒకనాడు గొల్లకౌలుట్ల అనే బాలుడు తన ఆవుల్లో ఒకటి ప్రతిరోజు ఇంటి దగ్గర పాలు ఇవ్వకపోవడం గమనించి వెంబాడించగా ఆ ఆవు తనపాలను దేవాలయం వద్దనున్న పుట్టలోకి ఇస్తుండడం, ఆ పుట్టలో నుండి ఓం అనే శబ్దం వస్తుండడం ఆ బాలుడు గమనించాడు. అప్పటి నుండి గోపబాలుడు పుట్టదగ్గర నివసిస్తుండగా ఒకరోజు చెన్నకేశవ స్వామి సాక్ష్యత్కరించి శిథిలమైన తన ఆలయాన్ని తిరిగి నిర్మించి తనలో ఐక్యం కావాలని చెప్పాడు. దీంతో ఆ బాలుడు చుట్టుపక్కల గ్రామప్రజల సహకారంతో గుడిని పున:నిర్మించాడు. నాటి నుండి చెన్నకేశవ స్వామి క్షేత్రం ప్రసిద్ధిగాంచింది. మరికొంత కాలానికి ఆలయం శిథిలావస్థకు చేరుకో వడంతో అగ్రహారం జమిందారులైన వరదరాజులు విగ్రహాన్ని మూడవసారి ప్రతిష్టించారు. 1964వ సంవత్సరంలో బయటపడిన శాసనాలు ద్వార ఈ చరిత్ర వెల్లడైంది. మూడవసారి జరిగిన ఈఉత్సవం శుభకత నామసంవత్సరం(1942)కార్తీకపౌర్ణమి అనంతరం శ్రీక్రిష్ణ దేవరాయల వంశానికి చెందిన వారి వివరాలు నేటికీ గోడలపై ప్రత్యక్షంగా కన్పిస్తున్నాయి. ఆ వంశం వారు దేవాలయ అర్చకులు, సేవ కాపరులకు భూదానాలు చేశారని ఆ భూమి నేటికి కూడా పి కోటకొండ, కప్పట్రాళ్ల, చెల్లెలచెలిమిల గ్రామాలలో భూములున్నాయి. భారతదేశ మొట్ట మొదటి రాష్ట్రపతి డా॥రాజేంద్రప్రసాద్ చెన్నకేశవస్వామిని సందర్శించి ప్రత్యేక పూజలు జరిపినట్లు అర్చకులు తెలుపుతున్నారు. ఇటీవల కాలంలోనే దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు దేవాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు.

**ఫిబ్రవరి 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు :** ఫిబ్రవరి 1వ తేదీన పర్వతరోహణము, 2వ తేదీన ద్వజరోహణము, ప్రత్యేక పూజలు, 3న తెల్లవారుజామున పునర్వాసు నక్షత్రం కుంభలగ్నం నందు ఉదయం 7.35ని॥లకు స్వామి వారి కళ్యాణోత్సవం, కళ్యాణం జరిపించువారు హనుమంతరెడ్డి ఫెస్టివల్ కమిటీ సభ్యుడు, ఆర్ చంద్రకళ దంపతులు, అనంతరం గరుడవాహనం, శేషవాహనం, 4న చతుర్దశి రథకలశస్థాపన, రథాంగ హోమం, హనుమద్వాహన, ప్రత్యేక పూజలు, 5న పౌర్ణమి గజవాహనం, శ్రీవారి రథోత్సవం, ఊంజల సేవ, తిరునామ సంకీర్తనలు, వేదస్వస్తి, 6న అశ్వావాహనం, వసంతోత్సవం, చక్రస్నానం, గ్రామోత్సవం, మహామంగళారతి వంటి కార్యక్రమాలు స్వామివారికి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు దేవాదాయశాఖ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.



## పలిస్తున్న అదికారుల కష్టము

**-ఇళ్ల నిర్మాణాలు వేగము**



**కోవెలకుంట్ల, జనవరి 29, ప్రభాతవార్త :**
మండలంలో జగనన్న గృహనిర్మాణాలు మంద కొడిగా సాగుతున్నాయని జిల్లా పూర్తిగా వెనుక బడ్డారని జిల్లా సర్వోన్నత అదికారి మండల స్థాయి అదికారులపై వత్తిడి పెంచడము వారు నిత్యము పగళ్లు రాత్రి అనే తేడా లేకుండా మిగతా పనులు పక్క పెట్టి పూర్తిగా గృహనిర్మాణాలపై దృష్టి సారించి కష్ట పడముతో లబ్దిదారుల్లో చలనము వచ్చి నిర్మాణాలను వేగవంతము చేశారు. ముఖ్యంగా మండలంలోని ప్రదాన అదికారులైన తహశీలుదారు, పుష్పకుమారి యంపిడిఓ మహమ్మద్‌దౌలా నిత్యము వాటిపైనే దృష్టి పట్టారు. ముఖ్యంగా మండలంలోని చిన్నకొప్పెర్ల, గుల్లదుర్తి, అమడాల, కలుగొట్ల, బిజినవేముల గ్రామాలకు ఇద్దరు అదికారులు నిత్యము తిరిగి లబ్దిదారులను ఒప్పించ గలిగారు దీనితో ప్రారంభు కాని గ్రామాల్లో కూడా గృహాలు నిర్మించుకోవడానికి అసక్తి చూపుతూ మాకు నిరా ్మణాలకు అవసరమైన వసతులను కల్పించాలని వారే ముందుకు వచ్చి అడగుతున్నారంటే ఇక అనుకున్న సమయానికి జగనన్న కాలనీలో పూర్తి అవుతాయనే నమ్మకము అదికారుల్లో కలుగుతుంది. మొత్తం మీద అ ఇద్దరు అదికారులు కష్మటు వృదా కాలేదు.

## నేడు వడ్డే ఓబన్న తపాలా కవర్ ఆవిష్కరణ




**గడివేముల, జనవరి29, ప్రభాతవార్త ;**
నంద్యాల పోస్టు ఆఫీసులో ఫ్రీడమ్ ఫైటర్ వడ్డే ఓబన్న పేరుమీద ప్రత్యేక తపాలా కవర్ ఆవిష్కరణ కార్యక్రమం భారతదేశ కేంద్ర ప్రభుత్వ తపాలా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు అకిల భారత వడ్డే ఓబన్న సేవాసమితి నంద్యాల జిల్లా అధ్యక్షుడు తిరుపాడు గ్రామానికి చెందిన వడ్డే బీవీఎన్ రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వ్యక్తిగత సైనికుడిగా ఉండి, బ్రిటీష్ వారిపై జరిపిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. వడ్డే ఓబన్న పేరుమీద ప్రత్యేక తపాలా కవర్ విడుదల చేయడం ఎంతో హర్షణీయమన్నారు. వడ్డెర సంఘం సభ్యులు ప్రతిఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## స్వామి బ్రదర్స్‌పై వచ్చిన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు..

**- మా భూమినే అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు..**

**కోసిగి, జనవరి 29, ప్రభాతవార్త :** కోసిగికి చెందిన స్వామి బ్రదర్స్‌పై గత రెండు రోజుల క్రితం వచ్చిన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని దుద్ది గ్రామ బాదిత రైతులు రాము, లక్ష్మిలు తెలిపారు.. కోసిగి మండలం దుద్ది గ్రామానికి చెందిన జొక్కుల రమేష్ వైసిపి నాయకులు మహంతేష్‌స్వామి, జగదీష్‌స్వామిలపై చేసిన ఆరోపణలకు సంబందించి ఆదివారం బాదిత రైతులు రాము, లక్ష్మిలు, ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల కన్వీనర్ బెట్టనగౌడ్, వైకాపా నాయకులు మహంతేష్‌స్వామి, జగదీష్‌స్వామిలతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోసిగి మండలం దుద్ది గ్రామానికి చెందిన తాము వికలాంగులమని, ప్రస్తుతం ముంబాయిలో జీవనం చేస్తూన్నామన్నారు.. అయితే దుద్ది గ్రామంలో ఉన్న తమ భూమిని అదే గ్రామానికి చెందిన జొక్కుల రమేష్ అతని సహచరులు అక్రమంగా మా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకుని అనుభవిస్తున్నారని తెలిపారు.. అంతేకాక ఇక్కడికి వస్తే చంపేస్తామని బెదిస్తున్నారని, దీంతో దీనికి సంబందించి కోర్టులో కేసు వేసామన్నారు.. మరీ ముఖ్యంగా ఈ విషయాన్ని మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి ఆయనను ఆశ్రయించడం జరిందన్నారు.. మా గోడు విన్న ఎంఎల్ఎ స్థానిక నాయకులైన దుద్ది నాగేష్, స్వామి బ్రదర్స్ వద్దకు పంపడం జరిగిందన్నారు.. విషయం విన్న తరువాత స్వామి బ్రదర్స్ అయిన మహంతేష్‌స్వామి, జగదీష్‌స్వామిలు అందరిని పిలువనంపి పంచాయతీ చేద్దామని సూచించారన్నారు.. కాగా మేము వైసిపి నాయకుల వద్దకు వచ్చిన సంగతి తెలుసుకున్న జొక్కుల రమేష్ మద్యం మత్తులో రెచ్చిపోయి మహంతేష్‌స్వామిని భూమి పంచాయతీలో మీరెవరు రాకూడదంటూ నానా దుర్భాషలాడారని తెలిపారు.. అయితే ఈ విషయాన్ని తన తమ్ముడైన జగదీష్‌స్వామికి తెలియడంతో గ్రామానికి వెళ్లి తన అన్నను ఎందుకు తిట్టావని అడిగాడని, అయితే దీనిని అలుసుగా తీసుకుని తనను చంపేందుకు వచ్చారని బూటకపు మాటలతో జొక్కల రమేష్ చెప్పుతూ డ్రామా ఆడుతున్నాడని బాదిత రైతులు రాము, లక్ష్మిలు తెలిపారు.. ఇందులో స్వామి బ్రదర్స్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు.. అనంతరం ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్, జగదీష్‌స్వామిలు మాట్లాడుతూ జొక్కుల రమేష్ చేసిన ఆరోపణలు నిజం కావని ఖండించారు.. తాము ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అడుగుజాడల్లో నడుస్తామని, ముఖ్యంగా గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలకు, దాడులకు పాల్పడమని తెలిపారు.... సమస్య ఏదైన ఉంటే శాంతియుతంగా న్యాయ పోరాటం చేస్తామని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు.. గ్రామానికి చెందిన జొక్కుల రమేష్ నిజస్వరూపం దుద్ది గ్రామస్తులందరికి తెలుసునన్నారు.. ఇది గమనించి టిడిపి వర్గీయులు తెలిసి మాట్లాడాలని సూచించారు.. ఈ సమావేశంలో ఉరుకుంద ఈరన్నస్వామి ట్రస్ట్ బోర్డు సభ్యులు బుళ్లి నరసింహులు, వైసిపి నాయకులు దుద్ది నాగేష్, కోర్వి నాగరాజు, బుడగజంగం నాయకులు న్యాకంటి అయ్యప్ప, శివారెడ్డి, వీరేష్, వీరస్వామి, కర్రెప్ప, అడ్వకేట్ ఈరన్న, తదితరులు పాల్గొన్నారు..



## టీడీపీ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీసీ



**అవుకు, జనవరి29, ప్రభాతవార్త:** అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన మారం వెంకటేశ్వరరెడ్డి అనే టీడీపీ కార్యకర్తను ఆదివారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పరామర్శించారు. వివరాల్లోకి వెళితే మారం మహేశ్వరరెడ్డి అనారోగ్యంతో గుండెకు శస్త్రచికిత్స చేసుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం మారం మహేశ్వరరెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బీసీ జనార్ధన్‌రెడ్డి వెంట టీడీపీ సీనియర్ నాయకుడు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి తదితరులు ఉన్నారు.

## పార్కింగ్ స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ



**మహానంది, జనవరి 29, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలో త్వరలో జరిగే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన నంద్యాల డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఆదివారం మహానందిలో నూతనంగా ఏర్పాటుచేసిన పార్కింగ్ స్థలాన్ని పరిశీలించిన పలు సలహాలు, సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేసుకోవాలని బార్‌కేడింగ్, ఇంటర్నల్‌రోడ్లు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులతో చర్చించారు. ఈకార్యక్రమంలో మహానంది ఎస్ఐ నాగార్జునరెడ్డి, ఆలయ ఎఇఓ మధు, సిబ్బంది తదితరులున్నారు.

## ఉపాధ్యాయులను కించపరిస్తే ఊరుకోం..

**-ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి**




**కర్నూలు విద్య, జనవరి 29, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయుల సమీక్ష సమావేశంలోను, పాఠశాలల అకస్మిక తనిఖీ సందర్భంలోను, చిన్న చిన్న తప్పులకే విద్యార్థులు, మీడియా ముందు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, కొందరు అధికారులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని టీచర్లను కించపరిచే మాటలు మానుకోవాలని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి హితవు పలికారు. ఆదివారం నగరంలోని ఎస్టీయు సలాం ఖాన్ భవన్‌లో జరిగిన రిటైర్డు టీచర్ల సమావేశంలో మాట్లాడుతూ తప్పుచేసిన వారిని నిబంధనల ప్రకారం వివరణ కోరి చర్యలు తీసుకునే వెలుసుబాటు ఉన్నప్పటికి చిన్న చిన్న కారణాలతో సస్పెండ్ చేయడం సరికాదన్నారు. పాఠశాలలు ప్రారంభం నుంచి టీచర్లు, బోధనేతర సిబ్బంది కొరత నాడు నేడు శిక్షణ తరగతులు, విద్యేతర పనులతో హెచ్‌ఎంలు, టీచర్లు సతమతమవుతున్నారని వాటి గురించి పట్టించుకునే నాధుడు లేడన్నారు. సమస్యలు విని పరిష్కరించే చర్యలు తీసుకోవాలే కానీ టీచర్లపై అక్కసు వెల్లగక్కడం కొందరికి పరిపాటిగా మారిందన్నారు. వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలల బలోపేతానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసి అమలుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో ఎస్టీయు మాజీ నాయకులు షఫి, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో వైకాపాను బలోపేతం చేస్తాం

**- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్**



**గూడూరు, జనవరి 29, ప్రభాతవార్త :** గ్రామ స్థాయి నుంచి వైకాపాను బలోపేతం చేస్తామని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. ఆదివారం గూడూరులో సచివాలయ కన్వీనర్ల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల మాదిరిగానే ఈ సారి కూడా ఎన్నికల్లో వైకాపాను గెలిపించుకునేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఒక్కొక్క వాలెంటరీకి ఇద్దరు గృహ సారథులను నియమించామని వీరు పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తారన్నారు. నారా లోకేష్ పాదయాత్ర ఎందు కోసం చేస్తున్నారో టీడీపీ శ్రేణులకు అర్థం కావడం లేదన్నారు. యాత్రలో వైకాపాపై రాజకీయం చేస్తే సహించేది లేదన్నారు. కోడుమూరులో మరో సారి వైకాపా జెండాను ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్లు అస్లాం, లక్ష్మన్న, కౌన్సిలర్లు ఖలీల్, దస్తగిరి, కుమార్, కిశోర్, విజయుడు, బజారి, వైకాపా పట్టణ కన్వీనర్ ఆబేలు, వైకాపా నాయకులు ఎల్. వెంకటేశ్వర్లు, రామాంజినేయులు, దండుశ్రీను, ప్రతాప్, ప్రవీణ్, పాముల శివ, రాజు, హబీద్, చనుగొండ్ల మహేశ్వరరెడ్డి, ఎల్లారెడ్డి, నరసింహారెడ్డి, గోవిందరెడ్డి, సత్యాలు, పత్తిరంగడు, మూలగేరి రంగడు తదితరులు పాల్గొన్నారు.

# ఊ... అంటే సస్పెన్షన్లా..!

**- విద్యావ్యవస్థ అస్తవ్యస్త విధానాలతో అతాలకుతలం...**
**- ప్రభుత్వ పాఠశాలలు మూసివేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమా?**
**- ఎపీటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల**




**నంద్యాల విద్య, జనవరి 29, ప్రభాతవార్త:**
ప్రభుత్వం అనుసరిస్తున్న దోరణికి అస్తవ్యస్త విధానాలకు విద్యావ్యవస్త అతలాకుతలం అవుతుందని పుస్తకాలు ఇవ్వకుండా విద్యార్థులకు నోట్స్ రాయలేదంటూ పనిసర్దుబాటు అంటూ మొత్తం విద్యావ్యవస్థనే రాష్ట్ర ప్రభుత్వం నాశనం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 257 రాష్ట్రశాఖ అధ్యక్షులు చెన్నుపాటి మంజుల పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ పిజి కళాశాల యందు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి, శివయ్యఅధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈసందర్భంగా మంజుల మాట్లాడుతూ సబ్జెక్టు టీచర్లతో బోధన అంటూ అశాస్త్రీయంగా ఉన్నత పాఠశాలలో 3,4,5 తరగతులను వీలినం చేసి అధికారులు సబ్జెక్టుల టీచర్ల కొరతతో ప్రజాక్షేత్రంలో అభాసుపాలయ్యారని పేర్కొన్నారు. దీన్ని సరిదిద్దడానికి అఘమేఘాలపై పని సర్దుబాటు పేరుతో సుదూర ప్రాంతాలకు వందల కిలోమీటర్లలో డిప్యూటేషన్లు వేసి పాఠశాల విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేశారన్నారు. ఉపాధ్యాయుల్లో స్ఫూర్తి నింపాల్సిందిపోయి తొలి పర్యవేక్షణలోనే సస్పెన్షన్లు చేస్తు ఉపాధ్యాయుల్లో భయాందోళనలు కలిపించడమే కాకుండా ప్రజల్లో కూడ ఉపాధ్యాయులు పనిచేయడం లేదంటూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చకండి అంటూ పరోక్షంగా సంకేతాలను ప్రభుత్వం ఇస్తున్నట్లుగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటుపరంగా దిశగా పర్యవేక్షణలు, తనిఖీలు, ఉపాధ్యాయులపై పని ఒత్తిడిభారం జరుగుతున్నాయన్నారు. ప్రజల్లో భాగమైన ఉపాధ్యాయులకు 1వ తేది జీతాలు చెల్లించాలని, జూలై 2018 నుంచి బకాయి పడ్డ డిఏలు తక్షణమే చెల్లించాలని, నూతన పిఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు కూడ మానవత్వం ఉందని వారి బాగోగులు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు భాస్కర్‌రెడ్డి, నాగేంద్రప్రసాద్, సుందర్‌రావు, వీరేశ్వర్‌రెడ్డి, మహమ్మద్ అనిఫ్, రాజ్‌కుమార్, శ్రీనివాసులు, ఖాజా వుసేన్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.